

https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 126 పేజీలు : 6 వెల: రూ : 2 శనివారం, 13 జులై 2024

# 'హైడ్రా' బలమైన వ్యవస్థగా ఉండాలి..



## ◆ అధికారులకు సీఎం రేవంత్ సూచన

హైదరాబాద్ ,అగ్రనేత న్యూస్ : తెలంగాణ సచివాలయంలో హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్)పై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర అధికారులు హాజర-య్యారు. ఈ సందర్భంగా హైడ్రా విధివిధానాలపై చర్చ జరిగింది. హైడ్రా విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు వరకు 2 వేల చదరపు కి.మీ పరిధిలో హైడ్రా విధులు నిర్వహించేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అనధికారిక హోర్డింగ్స్, ఫ్లెక్సీలు తొలగించాలి. అపరాధ రుసుము వసూలు బాధ్యత హైడ్రాకు బదలాయించాలని ఆదేశించారు. జోన్ల విభజనలో పోలీస్ స్టేషన్ పరిధులు, అసెంబ్లీ నియోజకవర్గ పరిధులు పూర్తిగా ఒకే జోన్‌లో వచ్చేలా జాగ్రత్త వహించాలన్నారు సీఎం. నాలాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల విషయంలో నిబంధనలు కఠినతరం చేసేలా అధ్యయనం చేయండని అధికారులను సీఎం ఆదేశించారు. హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, మున్సిపల్ విభాగాల మధ్య ఎప్పటికప్పుడు సమన్వయం ఉండేలా చూడాలి. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలి. అవసరమైతే ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించండి. అసెంబ్లీ సమావేశాల్లోగా పూర్తిస్థాయి విధి విధానాలను రూపొందించండని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు.

# 'అమ్మ ఒడి' స్థానంలో 'అమ్మకు వందనం'.



అగ్రనేత న్యూస్ అమరావతి, జులై 12: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన అమ్మ ఒడి పథకం.. కూటమి సర్కార్ హయాంలో 'అమ్మకు వందనం'గా రూపుదాల్చింది. ఈ పథకం కింద 2024-25 విద్యా సంవత్సరానికి ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. 'అమ్మకు వందనం', 'స్టూడెంట్ కిట్' పథకాల కింద లబ్ధి పొందడానికి ఆధార్ తప్పనిసరిగా కలిగి ఉండాలని పేర్కొంది. ఒకవేళ లేకపోతే ఆధార్ నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. అయితే ఆధార్ వచ్చే వరకూ.. మొత్తం 10 రకాల పత్రాలను పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించింది. ఈ మేరకు పా-ఠశాల విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. అమ్మకు వందనం పథకం కింద దరఖాస్తు చేసుకునే వారు దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, పాఠశాలలకు పిల్లల్ని పంపించే తల్లులు లేదా సంరక్షణ చేపట్టేవారికి ఏడాదికి రూ. 15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేయనున్నట్లు ఉత్తర్వుల్లో

తరువాయి 5 లో...

# అధికారులకు పవన్ కీలక ఆదేశాలు..



అగ్రనేత న్యూస్: గ్రామీణాభివృద్ధికి సహకరించాలని అధికారులను ఆదేశించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. 250 జనభా కలిగిన ప్రతీ గ్రామానికి రహదారుల అనుసంధానం చేయాలని చెప్పారు. గ్రామాలకు రహదారుల అనుసంధానంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తేనే ప్రగతి సాధ్యం అవుతుందన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. అమరావతిలో ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు అధికారులు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంతో పవన్ కళ్యాణ్ సమీక్ష జరిపారు. 4 వేల 976 కోట్ల రూపాయల నిధులతో 7 వేల 213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి సిద్ధం చేసిన ప్రతిపాదనలకు చురుగ్గా కార్యరూపం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణం వల్ల పేదరిక నిర్మూలనతోపాటు.. సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు మెరుగవుతాయని చెప్పారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. 250కి మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికి రహదారుల అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇక మ్యాచింగ్ గ్రాంటు విషయంలో కేంద్రంతో మాట్లాడి 10 శాతానికి తగ్గించేలా చూస్తానన్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో మొదలైన ప్రాజెక్టు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యతతో కూడిన రహదారుల నిర్మాణం సాధ్యం అవుతుందన్నారు. ఇకనుంచి నెలకు రూ. 200 కోట్లతో రహదారుల నిర్మాణం చేపడితే ఈ ప్రాజెక్టులో అద్భుతమైన పురోగతి కనిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 75 కోట్ల మ్యాచింగ్ గ్రాంటు సమకూరిస్తే బ్యాంకు రూ. 125 కోట్ల రుణం మంజూరు చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో బిల్లుల చెల్లింపులో జాప్యం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణ ప్రక్రియ కుంటుబడిందని తెలిపారు. ఆ సమస్యను పరిష్కరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యతతో కూడిన రహదారులు

తరువాయి 5 లో...

# ట్రిపుల్ఐటీ ప్రవేశాలకు జనరల్ కౌన్సెలింగ్ ఫలితాలు విడుదల




అగ్రనేత న్యూస్ ,అమరావతి, జులై 12: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆర్జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు సంబంధించి ఫేజ్-1 ప్రవేశాలకు జనరల్ కౌన్సెలింగ్ ముగిసింది. ఇందులో అర్హులైన అభ్యర్థుల జాబితాను గురువారం (జులై 11న) విడుదల చేసింది. ఇడుపులపాయ, ఒంగోలు, నూజివీడు, శ్రీకాకుళం క్యాంపస్‌లలో ఈడబ్ల్యూఎస్ కోటాతో కలిపి మొత్తం 4,400 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ సీట్ల కోసం 53,863 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎంపికైన విద్యార్థులకు నూజివీడు క్యాంపస్‌లో జులై 22, 23 తేదీల్లో, ఇడుపులపాయలో జులై 22, 23 తేదీల్లో, ఒంగోలులో జులై 24, 25 తేదీల్లో, శ్రీకాకుళంలో జులై 26, 27 తేదీల్లో ధృవపత్రాల పరిశీలన ఉంటుంది.

# టైమ్ స్క్వేర్ బిల్డింగ్ మాదిరి హైదరాబాద్‌లో టీ స్క్వేర్..



## ▸ టెండర్లు ఆహ్వానించిన టీజీఐఐసీ

హైదరాబాద్,అగ్రనేత న్యూస్ : న్యూయార్క్‌లోని టైమ్ స్క్వేర్ లాంటి బిల్డింగ్ మాదిరి హైదరాబాద్‌లోని రాయదుర్గం నాలెడ్జ్ సిటీ సమీపంలో.. టీ స్క్వేర్ పేరుతో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. రాష్ట్ర పరిశ్రమలు మౌలిక సదుపా-యాల సంస్థ(టీజీఐఐసీ) ఆధ్వర్యంలో టీ స్క్వేర్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఈ మేరకు టీజీఐఐసీ టెండర్లు ఆహ్వానించింది. మధ్య, దిగువ మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు, స్థానిక ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించేలా టీ స్క్వేర్ నిర్మాణం ఉండాలని నిర్ణయించారు. రోజువారి పనులతో క్షణం తీరిక లేకుండా ఉండే వారికి టీ స్క్వేర్‌లో జరిగే ఈవెంట్లతో ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని అధికారులు భావిస్తున్నారు.

# గోపాన్‌పల్లి ఫ్లైఓవర్ ప్రారంభించండి..

## ❖ ముఖ్యమంత్రికి కేటీఆర్ సూచన



అగ్రనేత న్యూస్ : గోపాన్‌పల్లి ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయినప్పటికీ ఇంకా ప్రారంభించకపోవడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఢిల్లీ బాసుల దగ్గరకు చక్కర్లు కొట్టడం, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇండ్లకు తిరగడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉన్నారని విమర్శించారు. సమర్థ ప్రభుత్వం, అవగాహన లేని నాయకత్వం ఉంటే ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేశారు. నల్లగండ్ల, గోపాన్‌పల్లి, తెల్లాపూర్ చందానగర్‌వాసులకు మేలు చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం గోపాన్‌పల్లి ఫ్లైఓవర్‌ను నిర్మించిందని కేటీఆర్ తెలిపారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించడం లేదని అన్నారు. ఢిల్లీకి చక్కర్లు కొట్టడం, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇండ్ల చుట్టూ తిరగడం మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. తమ వ్యక్తిగత పీఆర్ మీద ఉన్న శ్రద్ధ ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాల మీద లేదని మండిపడ్డారు. వెంటనే గోపాన్‌పల్లి ఫ్లైఓవర్‌ను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలే ప్రారంభించాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

# రెడ్డి, మున్నూరు కాపు స్మశాన వాటిక పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించిన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు





ఉప్పల్, జులై 12 ( అగ్రనేత ): రెడ్డి, మున్నూరు కాపు స్మశాన వాటిక పునర్నిర్మాణంలో భాగంగా జరుగుతున్న పనులను శుక్రవారం రెడ్డి మున్నూరు కాపు స్మశాన వాటిక పునర్నిర్మాణ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. పలు సూచనలు, సలహాలు చేసి అదేవిధంగా అప్పట్లో నాగోల్ ఫతుల్లా గూడ లోని ముక్తి ఘాట్ ని సందర్శించినప్పుడు అక్కడ కొన్ని ఆధునిక హంగులతో ఉన్న నిర్మాణాలను ఇక్కడ కూడ నిర్మించే విధంగా సూచనలు చేశారు. వీలైనంత త్వరలో అన్ని పనులు పూర్తిచేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని కమిటీ సభ్యులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దుబ్బా నర్సింహారెడ్డి , మేకల మధు-సూదన్ రెడ్డి , మేకల హనుమంత్ రెడ్డి, గోనె అర్జున్ రెడ్డి, షామీర్పేట్ ధర్మారెడ్డి, గోనె ప్రభాకర్ రెడ్డి, షామీర్పేట్ యాదిరెడ్డి, మందముల అంజిరెడ్డి, మేకల వెంకట్రామిరెడ్డి, గోనె జగదీశ్వర్ రెడ్డి, షేరి నరసింహారెడ్డి, మేకల వెంకట్ రెడ్డి, నాయబు వెంకటేశ్వరరావు, ఉల్చ రాజు, సుక్క చంద్రశేఖర్, రోకటి రాము,కాయ హనుమంతు,కంచర్ల శ్రీనివాస్, ఉల్చా పెద్దరాజు, మండువా శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి :ఉప్పల్ సిపిఎం కమిటీ విజ్ఞప్తి



ఉప్పల్, జూలై 12 ( అగ్రనేత ): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ శుక్రవారం ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమాదేవిలకు సిపిఎం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఆరు గ్యారంటీలు అమలు కోసం వార్డుల వారీగా అప్లికేషన్ తీసుకున్నారని, అందులో భాగంగా గృహ జ్యోతి 200 యూనిట్లు ఫ్రీ కరెంట్ గ్యాస్ సబ్సిడీ ఉప్పల్ సర్కిల్లో చాలామందికి అమలు కావడం లేదని, వెంటనే అమలు చేయాలని వార్డుల వారీగా విచారణ చేసి అర్హులను గుర్తించాలని సిపిఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె. వెంకన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం. వినోద, ఉప్పల్ సర్కిల్ సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు జే. ఉపేందర్, వై. వెంకటేశ్వర్లు, పద్మ,సిపిఎం పార్టీ నాయకులు ఏ వెంకటేష్, ఎస్. రవి, పి. వెంకటేష్, కే రామచంద్రం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలోనే పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలి




## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతపూర్, జూలై 12( అగ్రనేత ) :రామంతపూర్ పరిధిలోని రాజేంద్ర నగర్ లో చిన్న పిల్లలకి వేసే వ్యాక్సిన్ సెంటర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా పిల్లల కి సమయానికి వ్యాక్సిన్ వేయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు , బి ఆర్ ఎస్ నాయకులు బోసాని పవన్ కుమార్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పని చేస్తా : ఎం.పి.ఆర్





ఉప్పల్, జూలై 12( అగ్రనేత ): పని చిన్నదే ఎన్నో ఏళ్లుగా పెండింగ్, ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయిన ప్రతి ఒక్కరికీ ప్రజా పాలనలో పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తున్నామని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.రేవంతన్న అండగా, ప్రతి రోజూ వచ్చే నా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు తోడుగా ఉంటూ పని చేస్తున్నానని ఇక మీద కూడా చేస్తూనే ఉంటానని స్పష్టం చేశారు ప్రజా పాలన... పేదల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని వెల్లడించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలు తెలుసుకున్న ఆయన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు




రామంతాపూర్, జూలై 12( అగ్రనేత ): శంషాబాద్ లో జరిగిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రామంతాపూర్ కార్పోరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి బండారు శ్రీవాణి వెంకట్రావు అభినందనలు తెలియజేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బిజెపి కార్పొరేటర్లు, ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# భర్త చేతిలో హతమైన భార్య





ఉప్పల్, జూలై 12 ( అగ్రనేత ): ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి లో ఓ వివాహిత హత్యకు గురైన సంఘటన స్థానికుల సమాచారంతో ఆలస్యంగా వెలుగు చూసింది . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఒరిస్సాకి చెందిన ప్రదీప్ బోలా, మధుస్మిత (28)దంపతులు న్యూ భరత్ నగర్ లోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. శుక్రవారం ఆ ఇంట్లో నుండి భరించలేని దుర్వాసన రావడంతో స్థానికులు 100కి డయల్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గది తెరిచి చూడగా.. కుళ్ళిన స్థితిలో మధుస్మిత మృతదేహాన్ని గుర్తించామని, గత కొన్ని రోజులుగా దంపతులు ఇద్దరు గొడవ పడుతున్నట్లు, అదే గొడవ 3 రోజుల క్రితం హత్యకు దారి తీయ్యొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం భర్త పరారీలో ఉన్నాడని, సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని అన్ని కోణాల్లో విచారణ చేసి త్వరలో వివరాలు తెలుస్తాయని ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# హబ్సిగూడ ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాలు పంపిణీ చేసిన కార్పోరేటర్ కక్కిరేణి చేతన హరీష్





హబ్సిగూడ, జూలై 12( అగ్రనేత ):హబ్సిగూడ జెఎస్ఎన్ కాలనీ కమ్యూనిటీ హాల్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు హబ్సిగూడ డివిజన్ బీజేపీ మహిళా మొర్చా ఉపాదక్ష్యురాలు సాధినేని గీత ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు,పెన్సిళ్ళు, పెన్నులు, స్టేషనరీ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతనా హరీష్ హాజరై పంపింణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ చక్కగా చదువుకొని భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే దిశగా మీ ఆలోచనలు ఉండాలని, విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. తద్వార సమసమాజం మొత్తం ఎప్పుడు సేవా దృక్పథంతో ఉంటూ ఒకరికి ఒకరు సహాయపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బండి పద్మ, డివిజన్ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్ ,గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ బానోత్ రమేష్ నాయక్, రంగరవి, అల్కాపూరి సురేష్, పుల్లూరి భాస్కర్ ,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రాగి లతా రెడ్డి, కొండేరు స్రవంతి, అనంత లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు బాబ్య నాయక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ అశోక్ నగర్ లో కృంగిపోయిన డ్రైనేజీ పైప్ లైన్ ను వెంటనే మరమ్మత్తులు చేయాలి : కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్




మల్లాపూర్, జూలై 12( అగ్రనేత ): మల్లాపూర్ అశోక్ నగర్ లో కృంగిపోయిన డ్రైనేజీ పైపులైన్ ను వెంటనే మరమ్మతులు చేపట్టాలని మల్లాపూర్ 5 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ లో డ్రైనేజీ పైప్ లైన్ కృంగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కప్పర సాయికిరణ్ గౌడ్ కృంగిపోయిన డ్రైనేజీ పైప్ లైన్ ను స్థానిక నేతలు ప్రజలతో కలిసి పర్యవేక్షించారు.స్థానిక ప్రజలు తమ పడుతున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ కుంగిపోయిన విషయాన్ని స్థానిక ఏ ఈ దృష్టికి తీసుకువచ్చి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో వరద నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వర్మ, జోష్, మొసలి శ్రీనివాస్ రెడ్డి, పవన్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### కళ్లెం ధర్మలీల కోమటిరెడ్డి అభిమానీ

అగ్రనేత ప్రతినిధి రామన్నపేట : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో ఓట్టోల్ల యాదయ్య అనే వ్యక్తి ఇటీవల కురిసిన అకాల వర్షానికి పెంకుటి ఇల్లు కూలిపోయే దశలో ఉండి ప్రమాదకరంగా మారింది.యాదయ్యకు నా అనేవాడు ఎవరు లేక కష్టం చేసుకొని బ్రతుకుదామంటే ఆరోగ్యం సహకరించగా వయస్సు మీద పడి దాతల సహకారం కొరకు ఎదురుచూస్తున్న నేపథ్యంలో.. వివిధ దిన పత్రికలలో వచ్చిన వార్తలకు స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బాధితునికి తక్షణ సహాయం కింద ₹20,000 ఆర్థిక సాయం అందచేసి మానవత్వం చాటుకున్నారు. యాదయ్య పరిస్థితిని చూసి చెల్లించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పలువురు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. కళ్లెం ధర్మ లీల సహకారంతో కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సందర్శించి బాధితులకి సహాయం అందేలా కృషి



చేసినందుకు ఆమెకు కృతజ్ఞతలు చేశారు. వీరి వెంట పాల్గొన్నవారు నోముల యాదగిరి, చిప్పలపల్లి కృష్ణయ్య, బెల్లం నర్సింహ, నోముల స్వామి, నోముల అండాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మీడియా టుడే ఎండి కేకేఆర్ జన్మదిన వేడుకలు

ఆర్మూర్ జూలై 12, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్: ఆర్మూర్ పట్టణంలోని మీడియా టుడే సీనియర్ జర్నలిస్ట్ బారడ్ గణేష్ తరపున, ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ ప్రెసిడెంట్ మీడియా టుడే ఎండి కె. కోటేశ్వరరావు జన్మదిన వేడుక సందర్భంగా నిరుపేద పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పేద వృద్ధులు అన్నదాన కార్యక్రమం చేసినందుకు కడుపునిండా అన్నం పెట్టినందుకు అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. అన్నం వృధా చేయకుండా ప్రతి ఒక్కరు మా అటువంటి నిరుపేదలకు ఇటువంటి జన్మదిన కార్యక్రమాలకు కేకులు కట్ చేసి ఒకరినొకరు పూసుకోవడం డబ్బులు వృధా చేయడం కాకుండా మా అటువంటి నిరుపేదలకు కె. కోటేశ్వరరావు జన్మదిన కార్యక్రమంను ఆయనను చూసి ఇలాగే ప్రతి ఒక్కరూ డబ్బులు వృధా చేయకుండా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని చుట్టుపక్కల ఉన్న వారు చూసి మంచి ఆలోచన ఉన్న ఇటువంటి వ్యక్తులకు స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఇలాగే నిర్వహించుకోవాలని తెలిపారు. అనంతరం చుట్టుపక్కల దుకాణ సముదాయాల యజమానులు ఈ కార్యక్రమాన్ని చూసి కే కోటేశ్వరరావుని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ ఆ భగవంతుని ఆశీర్వాదం ఉండాలని తెలిపారు.



# క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా "పార్టింగ్ హార్ట్స్" ఎంబీఏ ఫేర్వెల్ వేడుకలు







ఆర్మూర్ జులై 12, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆర్మూర్ ఎంబీఏ డిపార్ట్మెంట్ వారు సెలబ్రేషన్స్ చాలా అంగరంగవైభవంగా ఫేర్వెల్ డే "పార్టింగ్ హార్ట్స్" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్షత్రియ విద్యాసంస్థల కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంబీఏ కోర్సు ముగించుకొని బయటికి వెళ్లే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని క్షత్రియ విద్యాసంస్థలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ రోజుల్లో ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులు డ్రగ్స్, గాంజా మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను వ్యర్థం చేసుకుంటున్నారని అన్నారు. త్రిపుర అనూహ్యంగ 828 మందికి హెచ్ఐవి సోకగా వారిలో నుండి 43 మంది ఎయిడ్స్ వ్యాధితో మరణించారని, కారణం ఇంజెక్టల్ సిరంజ్ లను యధేచ్చగా ఒకరి నుండి మరొకరు డ్రగ్స్ ఎక్కించుకునేందుకు వాడటమే కారణం అన్నారు. నేడు శత్రు దేశాలు భారత యువతను మత్తుకు బానిస చేసి దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేవేసే కుటిల యత్నాలు చేస్తున్నాయని అన్నారు. ఇలాంటి చెడు అలవాట్లకు బానిస కావద్దని విద్యార్థులకు ఉద్బోధించారు. విద్యార్థులు కళాశాల వదిలిన తర్వాత వారు నిరంతరం పూర్వ విద్యార్థులుగా ఉంటూ వివిధ సందర్భాల్లో కళాశాలను సందర్శిస్తూ జూనియర్ విద్యార్థులకు మార్గదర్శనం చేయాలని కోరారు.ప్రిన్సిపాల్ ఆర్ కే పాండే మాట్లాడుతూ ప్రొఫెషనల్ విద్యలో సీనియర్ జూనియర్ రిలేషన్స్ కేవలం కళాశాలకె పరిమితం కాకుండా కళాశాల నుండి బయటకు వచ్చిన తర్వాత కూడా కొనసాగుతూ జూనియర్ ల యొక్క అభివృద్ధికి తోడ్పడాలని అన్ని వేళల సీనియర్లు జూనియర్లకు మార్గదర్శనం చేయాలని ఆశించారు. కళాశాలకు మంచిపేరు తేవాలని అభిలషించారు. హెచ్ ఓ డి డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రతి కళాశాలకు ఫేర్వెల్ పార్టీ ఒక భావోద్వేగాలతో కూడిన విషయమని విద్యార్థులను కళాశాలను విడిచి వెళ్ళడం కేవలం భౌతికంగా మాత్రమే జరుగుతుందని, వారు నిరంతరం అందరితో మానసికంగా కలిసే ఉండాలని అన్నారు. విద్యార్థులు రెగ్యులర్ గా కాలేజీ లకు హాజరై ప్రాక్టికల్ విషయల్లో మెళుకువలు నేర్చుకోవాలని అన్నారు. అంతేకాక ఉన్నత కాలేజీ లు ,యూనివర్సిటీల్లో చదివిన విద్యార్థులు జీవితంలో ఎదిగిన తరువాత ఊరికి, చదివిన విద్యాసంస్థలకు, సమాజానికి కొంత మేరకు సహాయం చేసి వాటి అభివృద్ధికి తోడ్పడాలని అభిలషించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల నృత్యాలతో మరియు నాటకాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ మేనేజ్మెంట్ పరీక్షిత్, వీరేందర్ మరియు వివిధ విభాగాల అధిపతులు, ప్లేసెమెంట్ ఆఫీసర్, ఐక్యూఎసి కోఆర్డినేటర్ మరియు ఎంబీఏ డిపార్ట్మెంట్ టీచర్స్ పాశం సుధాకర్, ప్రతిమ, ప్రవీణ, భరత్, మరియు ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వంగా కలిసిన గిడ్డంగుల శాఖ చైర్మన్



కూసుమంచి అగ్రనేత :వేం నరేందర్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు. ది.12.07.2024 రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన రాయల నాగేశ్వరరావు హైదరాబాద్ లో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారిని గారు మర్యాద పూర్వకంగా కలిసి,శాలువా తో సత్కరించారు,ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి గారు రాయల నాగేశ్వరరావు కి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రాఘురాం రెడ్డి, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్,సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,వడ్డే నారాయణరావు,మోతుకూరి ధర్మారావు, నర్సిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు..


# వేం నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వంగా కలిసిన గిడ్డంగుల శాఖ చైర్మన్

కూసుమంచి అగ్రనేత :వేం నరేందర్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు. ది.12.07.2024 రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన రాయల నాగేశ్వరరావు హైదరాబాద్ లో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారిని గారు మర్యాద పూర్వకంగా కలిసి,శాలువా తో సత్కరించారు,ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి గారు రాయల నాగేశ్వరరావు కి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రాఘురాం రెడ్డి, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్,సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,వడ్డే నారాయణరావు,మోతుకూరి ధర్మారావు, నర్సిరెడ్డి,తదితరులు




పాల్గొన్నారు..

# ప్రమాదాల నివారణకోసం వాహనదారులు బాధ్యతగా నడుచుకోవాలి

## సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా




సూర్యాపేట జిల్లా, జూలై12 ( అగ్రనేత న్యూస్) : రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లాలో ఎప్పటికప్పుడు ప్రణాళికతో పని చేస్తున్నానని, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతిఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారు అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అజాగ్రత్తతో ఎక్కడపడితే అక్కడ రోడ్డు వెంట పార్కింగ్ చేసిన వాహనాలు కారణమైనాయి అన్నారు. రహదారుల వెంట ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపితే కేసులు నమోదు తప్పదని హెచ్చరించారు. రోడ్డు వెంట అందికారిక పార్కింగ్ చేసిన వాహనాలపై గడిచిన 6 నెలల్లో జిల్లాలో 12955 కేసులు నమోదు చేశామని తెలిపినారు. ప్రమాదాల నివారణలో ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండాలని, రోడ్లపై అజాగ్రత్తగా వాహనాలు నడపవద్దు అని కోరినారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం అన్నారు. సిబ్బంది అప్రమత్తంగా పని చేసి రోడ్డు నిభందనలు ఉల్లంఘించే వాహనదారులపై ఎన్ఫోర్స్మెంట్ చేయాలని ఆదేశించారు.

# చెట్లు లేకుంటె మానవ మనుగడ లేదు

### పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

– మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

సూర్యాపేట టౌన్,జూలై12 (అగ్రనేత న్యూస్) :చెట్లు లేకుంటె మానవ మనుగడ లేదని, చెట్లు లేకపోవడం వలన వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాడు నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తా నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు రోడ్డుకు ఇరుపక్కల చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మానస పుత్రకైన హరితహారం కార్యక్రమం సూర్యాపేట పట్టణంలో విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో మరియు పట్టణంలో అత్యధికమైన చెట్లను నాటి ప్రకృతిని పచ్చదనంగా చేసిన ఘనత మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. సూర్యాపేట పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ వారి ఇంటి ముందు మొక్కను నాటి దాన్ని కాపాడుతూ ఇంటి చుట్టుపక్కల ఉన్న మొక్కలు కూడా కాపాడుకొని మనకు కావాల్సిన గాలిని నీరుని పొందే



విధంగా మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, స్థానిక కౌన్సిలర్ వెలుగు వెంకన్న, ఆప్షన్ నెంబర్ వెంపటి సురేష్, ఇఇ జీడికే ప్రసాద్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సిహెచ్ శివప్రసాద్, ఎఫ్ ఆర్ ఓ వసుంధర, టి ఎస్ ఎం శ్వేత, సి ఓ సువర్ణ, ఆర్పీలు, సానిటేషన్ సిబ్బంది, నర్సరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆసత్య ప్రచారాలు నమ్మవద్దు:యువకుడిపై దాడి చేసిన ఘటనలో అనేక కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం:సంఘటన స్థలాన్ని సందర్శించి విలేకరులతో మాట్లాడిన సూర్యాపేట డీఎస్పీ రవి




సూర్యాపేట టౌన్, జూలై 12 (అగ్రనేత న్యూస్) : సూర్యాపేటలో చర్చి ఎదురుగా యువకుడి పై మరి కొంతమంది యువకులు గురువారం రాత్రి దాడి చేసిన విషయంలో సంఘటన స్థలాన్ని ఎస్సై బాలకృష్ణతో కలిసి డిఎస్పీ రవి శుక్రవారం పరిశీలించారు. అనంతరం సూర్యాపేట డిఎస్పి గొల్లూరి రవి విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని, ఈ ఘటనపై కేసు నమోదు చేశామని తెలిపారు. గంజాయి మత్తులో ఈ ఘటనకు పాల్పడ్డారా? లేదా మరి ఏదైనా కోణం దాగి ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా పూర్తిగా నిర్ధారణ కానీ ఈ సంఘటన కు సంబంధించిన విషయాలను సోషల్ మీడియాలో వైరల్ చేయొద్దు అని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ఘటనకు సంబంధించి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని, గంజాయి మత్తులో దాడి చేసి ఉంటే అందుకు బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గంజాయి సేవించినా, విక్రయించినా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ రవి హెచ్చరించారు.

# ప్రధానోపాధ్యాయులు శేరికర్ రమేష్ కు ఘనంగా వేడుకలు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 12 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్ద మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు శేఖర్ రమేష్, సర్దార్, శ్వేతా, భవాని లకు ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానం చేసి వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సేరికర్ రమేష్ మాట్లాడుతూ నాగల్ గిద్ద మారుమూల ప్రాంతంలో ప్రజల అండదండలతో నాయకుల సహకారంతో ఎన్నడు లేని విధంగా మన పాఠశాలను తీర్చేదిద్దామని ఇన్ని రోజులలో కార్పొరేట్ స్థాయి విద్యను నాగల్గిద్ద పాఠశాలలో అందించాము అని అన్నారు. ఉపాధ్యాయుల వృత్తిలో బదిలీలు సహజమే అని నాగలిగిద్దకు ప్రాంతానికి పిల్లలతో దృఢమైన సంబంధాలు ఏర్పడింది. అయినా ఈరోజు ముక్తాపూర్ పాఠశాలకు బదిలీపై వెళ్లడంతో తిరిగి నాగల్ గిద్ద లోనే రిటైర్మెంట్ పొందాలనే ఆకాంక్షిస్తున్నానని కన్నీటిపరేమయ్యారు. వారికి పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పెద్దలు పెద్ద ఎత్తున ఘన సన్మానం చేయడం జరిగింది.వారుబదిలీ పై వెళ్లడంతో చిన్నారులు కన్నీళ్లు పెట్టడంతో ప్రధానోపాధ్యాయులు శేరికర్ రమేష్ వారిని ఓదార్పుతు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మోర్గి మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శంకర్,బాబు శెట్టి, రిటైడ్ ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు నాగ్ నాథ్, సంగమని,భాగ్యలక్ష్మి,విట్టల్,జ్యోతి, విజేందర్ రెడ్డి, కాశీరం, పాఠశాల పూర్వ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ని కలిసిన పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

అగ్రనేత – పీర్జాదిగూడ : తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ గా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ కి చెందిన నాగరిగారి ప్రీతం నియమితులైన సందర్భంగా వారిని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మోత్కూర్ మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం కవితలక్ష్మి నరసింహ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆంజనేయులు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు:ప్రభుత్వ నిర్మాణాలకు ఇసుక రవాణా:అన్ని వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం:జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

సూర్యాపేట జిల్లా, జూలై12 (అగ్రనేత న్యూస్) :ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, షిఫ్టుల వారీగా విధులు కేటాయించి అక్రమ రవాణాలను అడ్డుకోవాలని కలెక్టర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు సాండ్ కోఆర్డినేషన్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ఇసుక వాహనాలను చెక్ పోస్ట్ ల వద్ద కూడా పరిశీలించాలని కలెక్టర్ పేరుకున్నారు. ప్రభుత్వంతో చేపడుతున్న నిర్మాణాలకు అభివృద్ధి పథకాలకు మాత్రమే ప్రభుత్వ అనుమతులతో ఇసుక రవాణా జరగాలని కలెక్టర్ తెలిపారు. జాజిరెడ్డిగూడెం వద్ద గల మూసి సబ్ మేర్జ్ వద్ద ప్రభుత్వ ఇసుక రీచ్ నుండి ఖమ్మంలో జరుగుతున్న మున్నేరు ప్రాజెక్ట్ కు 20,000 %వ్ం% లకు సీనరెజ్ ప్రభుత్వానికి కట్టి ఇసుకను ప్రాజెక్టు నిర్మాణానికి రవాణ చేసారని, , అలాగే శివన్నగూడెం ప్రాజెక్టులకు7,500 %వ్ం% లకు సినరెజ్ కట్టి ప్రాజెక్టు పనులకు ఇసుక రవాణా జరిగిందని అన్ని వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం లోని జాజిరెడ్డిగూడెం నుండి ప్రాజెక్ట్ పనులకు ఇసుక




రవాణా జరుగుతుందని ఇక్కడి నుండి ఇసుక రవాణా తీసుకుని వెళు‌న్న వాహనాలన్నిటికీ జిపిఎస్ ట్యాగ్ ద్వారా పరిశీలించాలని టీజీఎండిసి అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఇస్కరీచ్ల వద్ద అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు పరివేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం మున్నేరు ప్రాజెక్టు, శివన్న గూడెం ప్రాజెక్టుకు వెళుతున్న ఇసుక వాహనాల యొక్క రిపోర్టును ప్రతివారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆర్డిఓ వేణుమాధవ్ జాజిరెడ్డిగూడెం తాసిల్దార్ శ్రీనివాసరావు టీజీఎండిసి ఎల్ఐసి మైపాల్ రెడ్డి మైనింగ్ అధికారి విజయరామరాజు ఇరిగేషన్ ఈ ఈ లక్ష్మారెడ్డి చంద్రశేఖర్ గ్రౌండ్ వాటర్ డి డి సుధాకర్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ఆదర్శంగా బోడుప్పల్ "5వ డివిజన్"





**32 లక్షలు శరవేగంగా సిసి రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులు పనులను పరిశీలించిన కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్లో కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి గారి ఆధ్వర్యంలో ఐఏసిటి కాలనీ రోడ్ నెంబర్ 01 నుండి బుద్ధ నగర్ 40 ఫీట్ రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు శరవేయంగా జరుగుతున్నాయి. సుమారు 32 లక్షల నిధులతో ప్రారంభమైన సిసి రోడ్డు, నూతన డ్రైనేజ్ పైప్ లైన్ పనులను కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి స్వయంగా పరిశీలించి నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని సదరు కాంట్రాక్టులకు ఆదేశించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి మాట్లాడుతూ ఎన్ఐఎన్ కాలనీ,భీమ్ రెడ్డి నగర్ కాలనీ, ఐఏసిటి కాలనీలల ప్రజల సౌకర్యార్థం చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను పూర్తి చేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా ఐదవ డివిజన్లో 99 శాతం రోడ్డు పనులు పూర్తి చేసి డివిజన్ ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని,ప్రజలకు సరిపడ త్రాగునీరు అందిస్తూ మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని సింగిరెడ్డి పద్మారెడ్డి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పబ్బు సత్యనారాయణ,రమేష్ రెడ్డి,ఎన్ వెంకటేశం,రవిరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 35 నివిద్యార్థులకు భౌతిక శాస్త్రం గురించి ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయుడు జిల్లా కలెక్టర్



సూర్యాపేట జిల్లా,జూలై12 (అగ్రనేత న్యూస్) : తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్. శుక్రవారం గరిడెపల్లి మండలంలోని గడ్డిపల్లి లో గల తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలోని గ్రౌండ్స్ , క్లాస్ రూములను పరిశీలించారు. ఇంటర్ ఫస్టియర్ బైపిసి క్లాసును కలెక్టర్ సందర్శించారు. అక్కడ భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు డి రవీంద్ర నాయక్ పిల్లలకు ఫస్ట్ ఇయర్ ఫిజిక్స్ లోని ఫార్ములాల గురించి పిల్లలకు టీచర్ బోదిస్తున్నారు, గమనించిన కలెక్టర్ పిల్లలకు ఫార్ములాలను ఎలా గుర్తుంచుకోవాలో 35 నిమిషాలు స్వయంగా కలెక్టర్ ఫిజికల్ సైన్స్ లోని ఫార్ములాలు, వేగము, తోరణము, పై భౌతిక శాస్త్రంలో ఉన్న పాఠ్యాంశాలను కలెక్టర్ విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాలలో సమస్యలు గురించి, ఉపాధ్యాయుల బోధన విధానం, అందరికీ అర్థమయ్యే విధంగా బోధిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ప్రిన్సిపల్ బుడిగ వీరబాబు లెక్చరర్ రవీంద్ర నాయక్ ఉన్నారు.

# మచ్చలేని నాయకుడు వినయ్ రెడ్డి.



ఆర్మూర్ జూలై 12, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని విద్యా నగర్ కాలనీలో గల పివిఆర్ భవన్ లో ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విట్టం జీవన్, నందిపేట్ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, ఆలూరు మండల ప్రెసిడెంట్ ముక్కర విజయ్, డొంకేశ్వర్ మండల అధ్యక్షుడు భూమేష్ రెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్, మాట్లాడుతూ మా నాయకుడు కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మచ్చలేని నాయకుడని అన్నారు. ఎమ్మెల్యే కాకున్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిలుగా వారి ద్వారానే నియోజకవర్గ అభివృద్ధిలు జరగాలని తీసుకున్న నిర్ణయంతో ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల వద్ద నియోజకవర్గ అభివృద్ధి కొరకు గడిచిన ఆరు నెలల్లో దాదాపుగా 80 నుండి 100 కోట్ల రూపాయల వరకు అభివృద్ధి నిధులను తీసుకొచ్చిన ఘనత ఆయనదే అన్నారు. అలాంటి మా నాయకుడిపై కొన్ని వార్తాపత్రికలలో వచ్చిన కథనాలు నియోజకవర్గ ఇన్చార్జిలా మార్పులు అని అవి అవాస్తవాలన్నారు. కావాలని గిట్టని వారు ఇలాంటి పుకార్లను ప్రజలకు వినిపిస్తున్నారని అన్నారు. ఇలా అపనిందలపాలు చేయడానికి పాల్పడిన వారిని అవాస్తవాలు రాస్తున్న వారిని వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని చట్టపరమైన చర్యలు వారిపై తప్పని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను, డిసిసిబి డైరెక్టర్ వాసు, కౌన్సిలర్లు శాలా ప్రసాద్, భూషణ్, రాము, గోపి, చరణ్ రెడ్డి, అజ్జు భాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల రక్షణకే మొదటి ప్రాధాన్యత చిరగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధి. జహీరాబాద్. మండలంలోని చిరగ్ పల్లి సబ్ ఇన్స్ పెక్టర్ గా రాజేందర్ రెడ్డి గురువారం నాడు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన చిరగ్ పల్లి సబ్ ఇన్స్ పెక్టర్ కి పోలీస్ స్టేషన్ సిబ్బంది బొకేతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం ఎస్ఐ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చిరగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల రక్షణ కోసం మొదటి ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సహకారంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు అందరి సహకారంతో అదుపు చేయడానికి ప్రత్నిస్తామని అన్నారు. గత రెండు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా సంగరెడ్డి జిల్లా సుప్రిడెంట్ ఆఫ్ పోలీస్ రూపేష్ కుమార్ బదిలీలను చేపట్టారు.



# సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ వెంకట్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 12 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ నారాయణఖేడ్ నియోజకవర్గంలో సిర్గాపూర్ మండలం పోలీస్ స్టేషన్ కొత్త సబ్ ఇన్స్పెక్టర్ గా వెంకట్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న మహిపాల్ రెడ్డి సీసీఎస్ సంగారెడ్డి బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చెపట్టిన ఎస్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల రక్షణ కోసం మొదటి ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలు కొత్త చట్టాలపై అవగాహన ఏర్పాటు చేసుకోవాలి,డ్రగ్స్, గంజాయి ఎవరైనా పండించిన ,రవాణా చేసిన కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా సంగరెడ్డి జిల్లా సుప్రిడెంట్ ఆఫ్ పోలీస్ చెన్నూర్ రూపేష్ కుమార్ బదిలీలను చేపట్టారు.



# మేకల దొంగలకు జరిమాన.

రామన్నపేట అగ్రనేత : యాదాద్రి భువనగిరి జిల్లా ముసిపట్ల గ్రామానికి చెందిన బూషపాక పురుషోత్తం (25), షాకపురం నవీన్ (25) లు మోత్కూరు మండలం బుజిలాపురం, పాటిమట్ల గ్రామాల్లో మేకపోతు లను దొంగతనం చేసి 2022లో అరెస్టయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసారు. దొంగతనానికి సంబంధించిన సాక్ష్యాలను పోలీసులు రామన్నపేట కోర్టులో ప్రవేశపెట్టారు. రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, కేసు విచారణ చేసి, పోలీసులు ప్రవేశపెట్టిన సాక్ష్యాధారాల ఆధారంగా ఐపి సీ సెక్షన్ 380 ప్రకారం దోషులు ఇద్దరికీ 12 వేల రూపాయలు జరిమానా (ఒక్కొక్కరికి 6 వేల రూపాయల చొప్పున) విధిస్తూ గురువారం తీర్పు ఇచ్చారు.



# పర్యావరణాన్ని కాపాడటం మన అందరి బాధ్యత






**- శ్రీ సరస్వతీ విద్యా మందిర్ లో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఏ సి పి బస్వారెడ్డి,సీనియర్ అడ్వకేట్ భూపతి రెడ్డి**

**-పాఠశాల ఆవరణలో చెట్లు నాటిన ఏ సి పి బస్వా రెడ్డి,అడ్వకేట్ భూపతి రెడ్డి**

ఆర్మూరు,జూలై 12, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :శ్రీ సరస్వతీ విద్యా మందిర్ ఆర్మూరు పాఠశాలలో శుక్రవారం రోజున వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. పర్యావరణాన్ని పరిరక్షించి భావి తరాలకు తోడ్పాటుగా ఉండే ఉద్దేశ్యం తో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాల ఆవరణలో చెట్లు నాటడం జరిగినది. సీనియర్ అడ్వకేట్ భూపతి రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం లో భవన నిర్మాణానికి తమ వంతుగా చేసిన సహాయ సహకరాలను గుర్తు చేశారు. వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటడం అని కాకుండా ప్రతి ఒక్కరూ తమరి పుట్టిన రోజుకో లేదా పండుగ సందర్భంగా అయినా చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. తదుపరి ఏ సి పి బస్వా రెడ్డి మాట్లాడుతూ మనిషి పర్యావరణం నుండే వచ్చి పర్యావరణాన్ని నాశనం చేసే దిశగా వెళ్తునాడని ,చెట్లు నాటడం వాళ్ళ పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళం అవుతం అని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచి భవిష్యత్తు కోసం విద్యా బుద్దులను నేర్వలని,సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల సంచాలన సమితి అధ్యక్షులు సీనియర్ బిజెపి లీడర్ మరియు సీనియర్అడ్వకేట్ భూపతి రెడ్డి , ఏ సి పి ఆర్మూరు బస్వా రెడ్డి,పాఠశాల జిల్లా సెక్రటరీ రవినాథ్, ప్రభంద కారిణి కమిటీ అధ్యక్షులు వంశీ,సెక్రటరీ మహేష్, వైస్ ప్రెసిడెంట్ జనార్దన కిరణ్,పాఠశాల పూర్వ విద్యార్థులు ,పాఠశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ ముద్ర కోల,మేనేజ్మెంట్ అభిమన్యు, మాతాజీ లు, శైలజ, సోనాలి,శ్రీ విద్యా, సిందుజ, లత, వేద, నిహారిక, అంజలి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మిగతాది..

# అధికారులకు పవన్ కీలక ఆదేశాలు..

అందుబాటులోకి వచ్చేవన్నారు. తద్వారా గ్రామీణ అభివృద్ధి సాధ్యపడేదన్నారు. ఇక నుంచి గ్రామీణ రహదారి ప్రాజెక్టు ద్వారా రహదారుల నిర్మాణం, నిర్వహణ సక్రమంగా సాగేలా చూడాల్సిన బాధ్యత తాను తీసుకుంటానని.. పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం పనుల్లో పారదర్శకతను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో సమీక్షించేందుకు ప్రత్యేక పోర్టల్ అభివృద్ధి చేస్తామని చెప్పారు పవన్ కల్యాణ్. ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు వీలుగా ఆ పోర్టల్‌లో ప్రత్యేక కాలమ్ పొందుపర్చాలని ఆదేశించారు.

మిగతాది..

# 'అమ్మ ఒడి' స్థానంలో 'అమ్మకు వందనం'.

పేర్కొన్నారు. అయితే విద్యార్థులకు సంబంధిత పాఠశాలలో తప్పనిసరిగా 75 శాతం హాజరు ఉండాలని పేర్కొన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ బడుల్లో చదివే పిల్లలకు అందించే 'స్టూడెంట్ కిట్'లలో విద్యార్థులకు బ్యాగ్, మూడు జతల యూనిఫాం, బెల్టు, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్‌లు, ఆంగ్ల నిఘంటువు ఇవ్వనున్నట్లు తెలిపారు. 'అమ్మకు వందనం', 'స్టూడెంట్ కిట్' పథకాల కింద ప్రయోజనం పొందేందుకు తప్పనిసరిగా ఆధార్ కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఒకవేళ ఎవరికైనా ఆధార్ లేకపోతే.. విద్యాశాఖ ద్వారా ఆధార్ నమోదు సదుపాయాన్ని కల్పించాలని సూచించారు. ఆధార్ వచ్చేంత వరకు ఓటరు ఐడీ, ఉపాధి పథకం కార్డు, కిసాన్ పాస్‌బుక్, రేషన్ కార్డు, పాస్‌పోర్టు, బ్యాంకు పాస్ బుక్ లేదంటే తపాలా పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్సు, వ్యక్తిని ధ్రువీకరిస్తూ గెజిటెడ్ అధికారి సంతకం చేసిన పత్రాలు, తహసీల్దారు ఇచ్చే పత్రం, గుర్తింపును సూచించే ఏ విధమైన పత్రాన్నైనా అనుమతిస్తారని ఆయన వెల్లడించారు.

# బంగారు గొలుసు దొంగల పట్టివేత

**రామన్నపేట** అగ్రనేత : తేదీ 07.07.2024 నాడు ఉదయం అందజా 11.00 గంటల సమయం లో ఫిర్యాది లవణం ఇందిరా %ఔ/శీ% పాండు హైదరాబాద్ లో వున్న తన కూతురి ఇంటి నుండి నుండి చిట్యాల వరకు ఆర్టిసి బస్సు లో వచ్చి అక్కడి నుండి రామన్నపేట కు ఆటొ లో వస్తుండగా తన చేతి సంచిలో ఒక బాక్స్ లో పెట్టుకున్న కాళ్ళ పట్టిలు మరియు చెవికమ్మలను అదే ఆటొ లో ఇద్దరు ఆడవాళ్ళు ఎక్కి ఫిర్యాది వస్తువు లను దొంగతనం చేసుకొని రామన్నపేట శివారులో దిగిపోయినారు అని ఫిర్యాదు రాగా రామన్నపేట ఎస్ఐ గారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టగా ఈ రోజు ఉందయం అండజా 11.00 గంటల సమయం లో రామన్నపేట శివారులో కొమ్మాయిగూడెం వెళ్ళు రోడ్డులో రైల్వే బ్రిడ్జ్ కింద వాహనాలను తనకి చేపట్టగ అట్టి దొంగలు ఆటొ లో వస్తుండగా అనుమానం వచ్చి తనకి చేపట్టగా వారి పేర్లు కావటి గంగరాజు తండ్రి శంకరయ్య వయస్సు 30 సం.. కులం ఎరుకల మరియు కావటి తులసి భర్త రాంబాబు వయస్సు 39 సం.. ఇద్దరి నివాసం చిగురుమనుపెట గ్రామం దోనే మండలం కర్నూల్ జిల్లా, వాళ్ళను పట్టుకొని ఇద్దరి దగ్గర నుండి వాళ్ళు దొంగలించిన కాళ్ళ పట్టీలను మరియు చెవికమ్మలను స్వాదినం చేసుకొని జైలుకు పంపినారు. అని రామన్నపేట ఎస్ఐ, పి. మల్లయ్య తెలిపినారు.

# శ్రీలంక సిరీస్‌లో భారత వన్డే జట్టుకు కెప్టెన్‌గా ఎవరు?

అగ్రనేత న్యూస్ : భారత క్రికెట్ జట్టు యువ బ్రిగేడ్ ప్రస్తుతం జింబాబ్వే పర్యటనలో మూడు మ్యాచ్‌ల %%20 సిరీస్‌ను ఆడుతోంది. ఇరు జట్ల మధ్య ఈ సిరీస్ జులై 14న ముగియనుంది. జింబాబ్వే పర్యటన అనంతరం భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లాల్సి ఉంది. భారత జట్టు మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్, 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడాల్సి ఉంటుంది.శ్రీలంక పర్యటన సందర్భంగా వన్డే సిరీస్‌లో భారత రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మకు విశ్రాంతి ఇవ్వవచ్చు . ఇలాంటి పరిస్థితుల్లో అతడి స్థానంలో ఎవరికి కెప్టెన్సీ దక్కుతుందో చూడాలి. శ్రీలంక పర్యటనలో భారత జట్టుకు కెప్టెన్‌గా మారగల ముగ్గురు ఆటగాళ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాంకేఎల్ రాహుల్: భారత జట్టు విశ్వసనీయ ఆటగాళ్లలో ఒకరైన కేఎల్ రాహుల్ శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో పునరాగమనం చేయడం చూడొచ్చు. 2024 టీ20 ప్రపంచ కప్ నుంచి తొలగించబడిన రాహుల్, లలో టీమిండియా ముఖ్యమైన ఆటగాళ్ళలో ఒకడిగా పేరుగాంచాడు. అతను ఇప్పటికే భారత్‌కు కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, రోహిత్ శర్మ లేకపోవడంతో శ్రీలంకతో వన్డే సిరీస్‌లో కెఎల్ రాహుల్‌కు కెప్టెన్సీ ఇవ్వవచ్చు. హార్దిక్ పాండ్యా: టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టుకు వైస్ కెప్టెన్‌గా




ఆడిన హార్దిక్ పాండ్యాను జట్టు వన్డే కెప్టెన్‌గా కూడా బోర్డు చేయవచ్చు. గతంలో కూడా హార్దిక్ భారత్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇటీవలి టీ20 ప్రపంచకప్‌లో హార్దిక్ ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుంటే, బోర్డు అతనికి కెప్టెన్సీ బహుమతిని ఇవ్వవచ్చు. ఇటువంటి పరిస్థితిలో, రోహిత్ శర్మ లేకపోవడంతో హార్దిక్ పాండ్యా జట్టుకు సారథ్యం వహించే అవకాశం ఉంది.

# సింధు, ప్రణయ్‌లకు తేలికైన 'డ్రా'.. పతకం గెలిచేది ఎవరో..?

ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత షట్లర్లకు సులువైన 'డ్రా' లభించింది. అగ్రనేత పీవీ సింధు , హెచ్‌ఎస్ ప్రణయ్ లకు గ్రూప్ దశలో తేలికైన ప్రత్యర్థులు ఎదురుకానున్నారు. దాంతో, ఈ ఇద్దరు అలవోకగా నాకౌట్ దశకు చేరుకునే అవకాశముంది. శుక్రవారం ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య ఐదు విభాగాలకు గానూ నాలుగింటిలో డ్రాలను ప్రకటించింది. అయితే.. పురుషుల డబుల్స్ డ్రాను మాత్రం బీడబ్ల్యూఎఫ్ వాయిదా వేసింది.బీడబ్ల్యూఎఫ్ వెల్లడించిన డ్రా జాబితాలో సింధు గ్రూప్ ఎమ్‌లో ఉంది. అదే గ్రూప్‌లో ఉన్న క్రిస్టిన్ కుబా (ఈస్టోనియా), పాకిస్థాన్‌కు చెందిన నబాహ్ అబ్దుల్ రజాక్‌లతో భారత షట్లర్ తలపడనుంది. అనంతరం 16వ రౌండ్‌లో సింధుకు చైనాకు చెందిన హీ బింగ్ జియావోను ఢీకొట్టనుంది. లీగ్ దశ మ్యాచ్‌ల విషయానికొస్తే.. ఇప్పటివరకూ క్రిస్టిన్‌తో సింధు ఆడింది లేదు. కానీ, కామన్‌వెల్త్ గేమ్స్ 2022లో నబాహ్‌ను 21-4, 21-11తో అలవోకగా ఓడించింది.




# ఈరోజే నాలుగో టీ20




జింబాబ్వే పర్యటనలో పొట్టి సిరీస్‌ను పట్టేసేందుకు భారత జట్టు సిద్ధమైంది. వరుసగా రెండో విజయంతో జోరు మీదున్న శుభ్‌మన్ గిల్ సేన మరో మ్యాచ్ ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు సికిందర్ రజా నేతృత్వంలోని ఆతిథ్య జట్టు విజయంతో సిరీస్ సమం చేసేందుకు వ్యూహాలు పన్నుతోంది. దాంతో, భారత్, జింబాబ్వేల మధ్య తగ్గపోరు ఉండనుందిటమితో సిరీస్‌ను ఆరంభించినా.. ఆ తర్వాత భారత కుర్రాళ్లు దంచేస్తున్నారు. ఓపెనర్‌గా అభిషేక్ శర్మ మెరుపు సెంచరీతో బోణీ కొట్టిన టీమిండియా ఆ తర్వాతి గేమ్‌లో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టింది. ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో ఉన్న గిల్ సేన ఈ మ్యాచ్ గెలిస్తే సిరీస్ అందినట్టే.

# కమల్‌హాసన్ 'భారతీయుడు-2' మూవీ రివ్యూ..

**తారాగణం: కమల్‌హాసన్, సిద్ధార్థ్, రకుల్‌ప్రీత్‌సింగ్, ప్రియా భవానీ శంకర్, నెడుముడి వేణు, బాబీ సింహ, సముద్రఖని, వివేక్, కాళిదాస్ జయరాం తదితరులు**
**సినిమాటోగ్రఫీ: రవివర్మన్**
**సంగీతం: అనిరుధ్ రవిచంద్రన్**
**నిర్మాణ సంస్థ: లైకా ప్రొడక్షన్స్, రెడ్‌జాయింట్**
**నిర్మాత: సుభాస్కరన్**
**దర్శకత్వం: శంకర్**

'భారతీయుడు' చిత్రం అప్పట్లో పెద్ద సంచలనం. 1996లో వచ్చిన ఈ సినిమా భారతీయ వ్యవస్థలో పేరుకుపోయిన అవినీతిపై స్వాతంత్ర్య సమరయోధుడు సేనాపతి సాగించిన పోరాటం నేపథ్యంలో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. భారీ నిర్మాణ విలువలు, కమల్‌హాసన్ ద్విపాత్రాభినయం, ఏ.ఆర్.రెహమాన్ సంగీతం ప్రధానాకర్షణలుగా బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించింది. ఈ నేపథ్యంలో 'భారతీయుడు-2' చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ హైప్ క్రియేట్ అయింది. అనేక అవాంతరాలను దాటుకొని దాదాపు ఆరేళ్ల పాటు చిత్రీకరణ జరుపుకున్న ఈ చిత్రం భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అవినీతిపై యుద్ధం చేయడానికి మళ్లీ తిరిగొచ్చిన సేనాపతి ఎంత మేరకు తన లక్ష్యాన్ని చేరుకున్నాడు? తొలిభాగం తాలూకు అంచనాలను ఈ సినిమా అందుకుందా? అనే విషయాలను సమీక్షలో తెలుసుకుందాం.

కథ గురించి..

చిత్ర అరవిందన్ (సిద్ధార్థ్)కు సామాజిక స్పృహ ఎక్కువ. సొంతంగా యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తూ సమాజంలో జరుగుతున్న అవినీతి ఘటనలను ప్రజలకు తెలియజేస్తూ వారిని చైతన్యపరుస్తుంటాడు. ఉద్యోగం కోసం ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన అతన్ని కలవరపరుస్తుంది. అందుకు కారకులైన వారిని శిక్షించాలంటూ అరవిందన్ చేసే పోరాటం ఫలించదు. దీంతో తీవ్ర నిరాశకు లోనైన




అతను 'భారతీయుడు' మళ్లీ రావాలంటూ సోషల్‌మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తాడు. ఈ నేపథ్యంలో తైవాన్ రాజధాని తైపీలో ఉంటున్న భారతీయుడు (సేనాపతి) ఇండియాకు తిరిగొస్తాడు. భారీ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్న కొందరు బడా బాబులను అంతమొందిస్తాడు. అదే క్రమంలో అవినీతికి వ్యతిరేకంగా యువతలో చైతన్యం నింపుతూ రహస్యంగా తన కార్యకలాపాలను నిర్వహిస్తుంటాడు. ఈ నేపథ్యంలో యాంటీ కరప్షన్ బ్యూరోలో పనిచేస్తున్న అరవిందన్ తండ్రి (సముద్రఖని) సైతం అవినీతి ఆరోపణలతో అరెస్ట్ అవుతాడు. దీంతో మనస్తాపానికి గురైన అతని భార్య ఆత్మహత్య చేసుకుంటుంది. తన కుటుంబంలో ఇంతటి విషాదానికి కారణం సేనాపతియేనని అరవిందన్ అతనిపై కోపం పెంచుకుంటాడు. ఇండియన్ గోబ్యాక్ అంటూ ప్రచారాన్ని ప్రారంభిస్తాడు? ఈ క్రమంలో ఏం జరిగింది? అవినీతిని అంతమొందిస్తానని తిరిగొచ్చిన సేనాపతిపై సామాన్య ప్రజలు కూడా తిరగబడటానికి కారణాలేమిటి? భారతీయుడి అసలు లక్ష్యం ఏమిటి? అన్న ప్రశ్నలకు సమాధానంగా మిగతా చిత్ర కథ నడుస్తుంది.

# ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటిద్దాం!! : మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి





**నాగారం అగ్రనేత న్యూస్ :** నాగారం మున్సిపాలిటీ పరిధిలో ని 20 వ వార్డు నందు గల దాయరుకుంట చెరువు నందు ఫ్రై డే "డ్రై డే" లో భాగంగా దోమల నివారణకు చెరువులో ఆయిల్ బాల్స్ మరియు తెమోపాస్ స్ప్రే చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైర్మన్ గారు మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వ్యాధులను నివారణకు దోమలు వృద్ధి చెందే ప్రదేశాలు మంచి నీటి నిల్వ ఉండే ఎయిర్ కూలర్లు, డ్రమ్ములు నీటి తొట్లు పాత టైర్లు మొదలగు వాటిని ప్రతి శుక్రవారం ఒక సారి ఖాళీ చేసి వాటిని పొడిగా ఉంచాలి మరియు పాత టైర్లు, డబ్బాలు, పాత్రలు, ఇంటి పరిసరాలలోకి వచ్చే మున్సిపల్ చెత్తబండికి అందించండి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, ఇంటి పరిసరాలలో నీరు నిలువ కుండా చూడాలి. మీ ఇంట్లో గల సెప్టిక్ ట్యాంక్ పైపులకు జాలి పెట్టుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్రకుమార్ మరియు 20వ వార్డ్ కౌన్సిలర్ అన్నమరాజు సుమిత్ర సురేష్ మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్ మరియు డిప్యూటీ



ఇంజనీర్ సుదర్శనం రఘు, సానిటరీ ఇన్స్పెక్టర్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్గత సి,సి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయండి

మర్రిగూడ అగ్రనేత :మర్రిగూడ మండలం దామెర బీమనపల్లి గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి యువనాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్ లోని శుక్రవారం ఆయన నివాసంలో మాజీ నల్గొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్ పి టి సి పాశం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సిలివేరు విష్ణు కలిశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామెర బీమనపల్లి గ్రామంలో రోడ్లు చెడిపోవడం వలన వర్షం పడితే నీరు నిల్వ ఉండి ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని అదేవిధంగా దోమలు ,ఈగలు వాలి ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నదని ఉన్నారు అందుకని అంతర్గత సి,సి రోడ్లను మంజూరు చేయాలని అన్నారు, అదేవిధంగా డ్రైనేజ్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి నిధులు మంజూరు చేయాలని కోరారు.అదేవిధంగా దామెర బీమనపల్లి , కమ్మగుడ, లేంకలపల్లి, సరంపేట, రాంరెడ్డిపల్లి, తనేదార్ పల్లి, గ్రామాల రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న జింకల ను అటవి ప్రాంతాలకు తరలించాలని వాటి బెడద నుండి పంటలను కాపాడాలని పైన పేర్కొన్న అన్ని సమస్యలతో కూడుకున్న వినతి



పత్రాన్ని శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి సిలివేరు విష్ణు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ కచ్చితంగా గ్రామ అభివృద్ధి కి సహకరిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు,మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాజీ ఎంపిపి గండికోట రాజమణి హరికృష్ణ, పాక నగేష్, యాదయ్య, బంతిలల్, శ్రీశైలం, మరియు తదితరులు ఉన్నారు

# 75 ఏళ్లు దాటితే ఐటీఆర్ అవసరం ఉందా?




ఆదాయపు పన్ను చెల్లింపుదారులందరూ ఇన్ కం ట్యాక్స్ రిటర్న్ సమర్పించడానికి గడువు దగ్గరపడుతోంది. జూలై 31 వరకూ మాత్రమే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అందరూ ఐటీఆర్ తయారీలో బిజీగా ఉన్నారు. అయితే సీనియర్ సిటిజన్లు, సూపర్ సీనియర్ సిటిజన్లకు దీనిలో కొన్ని మినహాయింపులు లభిస్తాయి. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం వారికి ఆ ప్రయోజనాలు కలుగుతాయి. కాబట్టి ఐటీఆర్ దాఖలు చేసే ముందు తమకు లభించే పన్ను రాయితీలు, మినహాయింపులు తెలుసుకోవడం చాలా అవసరం.

నిబంధనలు..

ఆదాయపు పన్నుచట్టం ప్రకారం 75 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసు కలిగిన సీనియర్ సిటిజన్లు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడం నుంచి మినహాయింపు పొందుతారు. అయితే దీనికి కొన్ని నిబంధనలు ఉన్నాయి. సాధారణంగా ఆర్థిక సంవత్సరంలో 2.50 లక్షలకు మించి ఆదాయం సంపాదించే 60 ఏళ్ల లోపు వారందరూ తప్పనిసరిగా ఐటీఆర్ ఫైల్ చేయాలి. పాత, కొత్త పన్ను విధానాలలో ఈ ప్రాథమిక మినహాయింపు పరిమితి అలాగే ఉంటుంది. అలాగే సీనియర్ సిటీజన్లకు రూ.3 లక్షలు, సూపర్ సీనియర్ సిటిజన్లకు రూ.5 లక్షల వరకూ మినహాయింపు లభిస్తుంది.

మినహాయింపులు..

గతం ఆర్థిక సంవత్సరంలో 60 ఏళ్ల నిండి 80 ఏళ్ల లోపు వయసున్న వారిని సీనియర్ సిటిజన్లుగా నిర్ణయిస్తారు. అలాగే 80 ఏళ్లు నిండిన వారు సూపర్ సీనియర్ సిటిజన్లగా భావిస్తారు. 75 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న వారికి ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడం నుంచి కొన్ని మినహాయింపులు లభిస్తాయి.

# నిరుద్యోగుల సమస్యల పరిష్కరించాలని వినతి



భువనగిరి అగ్రనేత :తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలను కలిసి వినతి పత్రం ఇచ్చిన ఆర్ టి సి అవుట్ సోర్సింగ్ కార్మికులు తెలంగాణ రాష్టం వచ్చిన తరువాత నిరుద్యోగుల జీవితం బాగుపడ్తుంది అనుకుంటే కానీ నాయకులకు పదవులు తప్ప నిరుద్యోగులకు మాత్రం ఏ ఉద్యోగం లేదు తెలంగాణ వచ్చిన తరువాత ఆర్ టి సి సంస్థలో ఉద్యోగం వస్తుంది అని ఎంతో మంది యువకులు ఐ టి ఐ చేసి అపరెంటీస్ కంప్లిట్ చేసి పట్టాలు చేత పట్టుకొని అన్ని డిపోలో కాంట్రాక్ట్ కింద చేస్తుంటే ఈరోజు మాత్రం ఎం.డి. సజ్జనర్ గారు కొత్త కొత్త టెస్టులు పెడతాం అంటున్నారు వారు అన్నవి వెనక్కి తీసుకోని పాత పద్దతిలాగా రిక్యుమెంట్ చేయాలనీ మా యొక్క మనవి లేకుంటే తెలంగాణ రాష్టం లో ఉన్న 96 డిపోలో ఉన్న అవట్ సోర్సింగ్ కార్మికులు సమ్మెకు సిద్ధం అని ఆవుట్ సోర్సింగ్ సిబ్బంది ద్వారా చూసుకుంటాము అని అన్నారు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co